నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 11, ఏప్రిల్ 2024 పేజీలు: 04

## కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నివేదిత



**ఫోకస్ న్యూస్ కంటోన్మెంట్:**

దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న, గీత దంపతుల రెండో కుమార్తె నివేదిత. ఆమె 24-11-1984న హైదరాబాద్‌లో పుట్టారు. సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో ఆమె విద్యా మిగతా 2లో..

## గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..

### బండలాగుడు పోటీలు ప్రారంభించిన మంత్రి జూపల్లి..

### చిన్నంబావిలో సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) -చారగొండ వెంకటేష్ ఏప్రిల్ 10:**

**వేసవిలో ప్రజలు ఎవరు తాగునీటి** ఇబ్బందులకు గురి కాకుండా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చిన్నం బావి మండలంలోని ప్రధాన చౌరస్తాలో బుధవారం మండల నాయకులు, ప్రజలతో మమేకమై తాగునీటి సమస్యలపై వారితో మంత్రి జూపల్లి కృష్ణారావు సుదీర్ఘంగా చర్చించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీటీ కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సహకారం ప్రజలకు అందిస్తూ ముందుకు వెళుతుందని మంత్రి జూపల్లి తెలియజేశారు. పెద్దదగడలో ఉగాది పండుగ సందర్భంగా మిగతా 2లో..





## ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో కలెక్టర్ ప్రత్యేక పూజలు..

- ఉగాది పర్వదినం సందర్భంగా భక్తులకు ఉగాది పచ్చడి, భక్షాలు పంపిణీ
- ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్ చొరవతో 600మందికి ఉగాది పచ్చళ్ళు



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి పోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 10:**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపురం గ్రామ పంచాయతీలో శ్రీ ఉమామహేశ్వర ఆలయం నెలకొంది. శ్రీశైల ఉత్తర ముఖ ద్వారంగా పిలువబడుతున్న ఉమామహేశ్వర క్షేత్రానికి నిత్యం పొందలాదిగా భక్తులు తరలి వస్తుంటారు. పండుగ సందర్భాలు భక్తులు తాకడి వేళలో ఉంటుంది. కోద్రినామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఉమామహేశ్వర ఆలయంలో నాగర్ కర్నూల్ కలెక్టర్ ఉదయ్ కుమార్ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ముందుగా కలెక్టర్ కు ఘన స్వాగతం పలికి వేదం మంత్రాల నడుమ స్వామివారికి పూజలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉమామహేశ్వర క్షేత్రం పరిశీల ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. ఉమామహేశ్వర క్షేత్రం దినదినంగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. పండగ సందర్భంగా 600 మంది భక్తులకు భక్షాలు తీర్థ ప్రసాద పచ్చళ్ళు పంపిణీ.. ఉగాది పండుగ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్ ప్రత్యేక చొరవ తీసుకొని మిగతా 2లో..





# గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

(మొదటిపేజీ తరువాయి..)

నిర్వహిస్తున్న వృషభ రాజుల బండలాగుడి పోటీలను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారం భించారు. గ్రామాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇలాంటి పోటీలు జరగాలని, గ్రామ ప్రజలు అందరూ కలిసికట్టుగా ఉంటూ పోటీలు విజయ వంతం చేయాలని మంత్రి సూచించారు. పోటీల్లో పాల్గొన్న వారు స్నేహ భావంతో ముందుకు వెళుతూ పోటీలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికి సమస్యలు వచ్చిన నా దృష్టికి తీసుకు రావాలని ప్రజలను ద్వేషించి వారికి భరోసా కల్పించాడు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల, పెద్ద దగడ గ్రామ ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో కలెక్టర్ ప్రత్యేక పూజలు





(మొదటిపేజీ తరువాయి..)

ఉగాది పచ్చళ్ళు, తీపి భక్షాలు 600 మంది భక్తులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. మంగళవారం ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అత్యధికంగా వస్తున్నారు. గతంలో కంటే ఆలయం భక్తుల సౌకర్యార్థం కోసం అన్ని విధాలుగా వసతులు కల్పించడం పట్ల ఈ ఉమామహేశ్వర క్షేత్రానికి రావడానికి భక్తులు ప్రజలు మక్కువ చూపిస్తున్నారు. పండుగలు వచ్చినవి అంటే మమేశ్వర క్షేత్రం శివనామస్మరణతో కిటకిటలాడుతుంది.



# కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నివేదిత

(మొదటిపేజీ తరువాయి..)

భ్యాసం కొనసాగింది. ఎస్ఆర్ నగర్ లోని గౌతమి జూనియర్ కాలేజీ నుంచి ఇంటర్ పూర్తి చేశారు. జేఎన్టీయూ పరిధిలోని భోజిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కాలేజీ నుంచి బీటెక్ పూర్తి చేశారు. నివేదితకు చిన్నప్పటి నుంచి రాజకీయాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంది. ముఖ్యంగా సాయన్న ఎక్కడికి వెళ్లినా నివేదిత వెంట కనిపించేవారు. అలా బీఆర్ఎస్ శ్రేణులందరితోనూ ఆమెకు మంచి పరిచయాలున్నాయి. అందరినీ అన్నా అంటూ ఆప్యాయంగా పిలుస్తూ గులాబీశ్రేణులందరితోనూ కలుపుగోలుగా ఉంటారు. దివంగత సాయన్న చివరిరోజుల్లో నివేదిత ఆయన వెంటే ఉండి, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న మరణం తర్వాత జరిగిన ఎన్నికల్లో సాయన్న కుటుంబం నుంచే తన సోదరి లాస్యనందితను గెలిపించుకోవడంలోనూ నివేదిత ముఖ్యపాత్ర పోషించారు. లాస్యనందితకు కీలకమైన సూచనలు, సలహాలు చేస్తూ పెద్దదిక్కుగా నిలిచారు. అయితే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో నివేదితకు టికెట్ ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు.

# ఆల్ ఇండియా సైనిక్ స్కూల్‌కు జిఎన్ఆర్ పాఠశాల విద్యార్థి ఎంపిక

- విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే..
- విద్యార్థిని అభినందించిన కరస్పాండెంట్ అలా రాజు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 10:**

ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ పరీక్షలో ఉత్తీర్ణులైన నల్లమల్ల విద్యార్థి అభిరామ్ ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, పాఠశాల కరస్పెండెంట్ అలరాజు విద్యార్థిని అభినందించారు. ఆంధ్ర ప్రదేశ్ లోని కలిగిరి సైనిక్ స్కూల్ కు ఎంపికైన నల్లమల్ల విద్యార్థి అభిరామ్ అచ్చంపేట పట్టణంలోని జిఎన్ఆర్ ఆదిత్య పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నడు. 2024-25 సంవత్స రానికి 6వ తరగతికి సైనిక్ స్కూల్‌కు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధాయులు విద్యార్థుని అభినందించడం జరిగింది. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్‌కు పరీక్ష నిర్వహించగా 300 మార్కులకు గాను 252 మార్కులు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో ఆంధ్రప్రదేశ్లోని కని కరి సైనిక్ స్కూల్‌కు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని నియోజకవర్గ ప్రజలు విద్యార్థి ప్రతిభ పట్ల ప్రతి ఒక్కరు ప్రశంసించారు.





# ఇఫ్తార్ విందులో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి ఏప్రిల్ 10**

బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఉస్మానియా మస్జీద్ లో ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలలో ప్రతీ దినం నన్ను కూడా భాగస్వామిని చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు గురువారం నిర్వహించుకునే రంజాన్ పర్వదిన వేడుకలను ప్రతిఒక్కరూ విజయవంతంగా పూర్తిచేసుకొని అల్లా ఆశీస్సులు పొందాలని అన్నారు మిర్యాలగూడ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీ మణులకు అందరికీ ముందస్తుగా రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బీ ఎల్ ఆర్ ద బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ నూనె గింజల సాగుకు ప్రోత్సాహం కల్పించాం

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో ఆయిల్ ఫామ్ ఇతర నూనె గింజల సాగుకు ప్రోత్సాహం కల్పించామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం అడ్డాకుల మండలం పాత జంగమయ్యపల్లికి చెందిన రైతు లక్ష్మీకాంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటను సందర్శించి ఒక మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో 40 నుంచి 50 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు ఉండేదని గత ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి ఆయన మార్గదర్శకంలో రెండు లక్షల పైచిలుకు ఆయిల్ ఫామ్ విస్తీర్ణానికి కృషి చేశానని చెప్పారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రైతులు సులభ పద్ధతిలో వ్యవసాయంపై అధిక లాభాలు పొందేందుకు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణంపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే వనపర్తి జిల్లాలో సాగునీటి వనరులను పెంచి 15 నుంచి 16 వేల ఎకరాల్లో రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ ఫామ్ సాగు చేయించామన్నారు. తాను చేసిన సూచన మేరకు లక్ష్మీకాంత్ రెడ్డి తన పొలంలో గతంలో మోసంబి తోట పెట్టగా నీటి లభ్యత తక్కువగా ఉండడంతో దానికి బదులు 24 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేశాడని తెలిపారు. లక్ష్మీకాంతరెడ్డి



గత డిసెంబర్ లో సాగు విస్తీర్ణం చేసే సమయంలో ఒక మొక్క నాటి వెళ్లాలని తనను కోరగా ఎన్నికల బిజీలో రాలేకపోయానని నాకోసం ఒక మొక్క అలాగే ఉంచడంతో రైతు కోరిక మేరకు బుధవారం తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి మొక్కను నాటడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం లక్ష్మీకాంత రెడ్డికి సరళ సాగర్ ప్రాజెక్టు దగ్గరలో ఉండడం వల్ల నీటి సమస్య లేకపోవడంతో పాటు భూమి కూడా సానుకూలంగా ఉందన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు భవిష్యత్తు ఉందని ఒక ఎకరా వరి స్థానంలో నాలుగు ఎకరాల ఆయిల్ ఫామ్ పెట్టుకుంటే తక్కువ పెట్టుబడి చీడపీడల బెడద కూడా తక్కువగా ఉంటుందన్నారు. ఈ సాగు వల్ల రైతుకు 30 నుంచి 35 ఏళ్ల వరకు అదే సాకుతుందని తెలిపారు. పంట చేతికి వచ్చిన తర్వాత ఎక్కడో విక్రయించాల్సిన అవసరం లేకుండా అని సంకిరెడ్డిపల్లి దగ్గర ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశామని చిన్నచిన్న అనుమతుల కోసం కంపెనీ వారు వేచి చూస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఏది ఏమైనా ఒక ఏడాదిలోపు కంపెనీ పూర్తి కావచ్చు అన్న నమ్మకం ఉందని అది పూర్తయితే ఇక్కడి నిరుద్యోగ యువతకు 400 నుంచి 500 మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో పెద్దమందడి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బలేదుపల్లి వేణు యాదవ్, రైతు లక్ష్మి కాంతారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, సంబు యాదయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆలయాల సందర్శన





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ఎమ్మెల్యే మెగా రెడ్డి బుధవారం పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆరవ వార్డులోని పీర్లగుట్ట తిరుమల కాలనీలో గల శివ రామాంజనేయ స్వామి దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పురాతన ఆలయానికి కనీస సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి రమేష్ సిద్ధాంతి ఆయనకు శాలువా కప్పి వేద ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో లక్కాకుల సతీష్ కుమార్ నందిమల్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకం : డిపిఆర్ఓ పి. సీతారాం



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో మీడియా పాత్ర చాలా కీలకమైందని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాల్లో జర్నలిస్టులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల్లో మీడియా పాత్ర గురించి వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఆర్వో సీతారాం మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో మీడియా పాత్ర చాలా కీలకమైందని, జర్నలిస్టులందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎవరైనా నియమావళి ఉల్లంఘిస్తే వాటిని అధికారుల దృష్టికి




తీసుకురావాల్సిన కీలక బాధ్యత మీడియాపై ఉంది అన్నారు. ఎన్నికల్లో మీడియా ప్రతినిధులు ఎలాంటి వార్తలు రాయాలనే దానిపై కీలక సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు దృష్టికి వస్తే సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. అదేవిధంగా ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఎఫ్ఎస్టీ, ఎస్ ఎస్ టీ సహా ఇతర టీంల విధి విధానాల గురించి కూడా జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం కోసం పత్రికల్లో ఇచ్చే ప్రకటనలపై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నిఘా పెడుతోందని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషియల్ మీడియాల్లో వెలువరించే ప్రతి పెయిడ్ న్యూస్‌ను కమిటీ పరిశీలిస్తుంది అని తెలిపారు. అంతే కాక ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలకు సర్టిఫికేషన్ (ధ్రువీకరణ) జారీ చేసే ప్రక్రియనూ ఈ కమిటీ నిర్వర్తిస్తుందని, దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోపు ఆయా ప్రటకనలకు సర్టిఫికేషన్ ఇస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులకు సంబంధించి వెలువరింటే కథనాల్లో పెయిడ్ న్యూస్‌ను కమిటీ సభ్యులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు.

# గులాబీశ్రేణులంతా నివేదిత వెంటే

**నివేదితను కలిసిన బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు**

**నివేదితకు కుల సంఘాల సంపూర్ణ మద్దతు**



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** దివంగత ఎమ్మెల్యే సాయన్న కుటుంబానికి బీఆర్ఎస్ శ్రేణులంతా సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని, కంటోన్మెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు వార్డులకు చెందిన గులాబీ ముఖ్యనేతలు, కార్యకర్తలు నివేదితను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నివేదిత వెన్నంటి ఉంటామని ప్రతినబూనారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎగిరేది గులాబీజెండానేనని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రవి కుమార్, దీనానాథ్ యాదవ్, రఘురామన్, జిలానీ, మురళి యాదవ్, ఆనంద్, బిఆర్ఎస్వి రాకేష్, శేఖర్, రాజు యాదవ్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో అన్నదానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఏప్రిల్ 10:** ఆర్కే ఫౌండేషన్ నిత్యన్నదాత మనసున్న మంచి మనిషి శ్రీ దోసపాటి విజయ్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలోని వృద్ధులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి మహెూన్నతమైన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమం పునాది నుంచి వెన్నుదన్నుగా ఉంటూ ఎన్నో సహాయ కార్యక్రమాల్లో తోడుగా ఉంటున్న.. శ్రీ దోసపాటి విజయ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆయిల్ ఫామ్ నూనె గింజల సాగుకు ప్రోత్సాహం కల్పించాం

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో ఆయిల్ ఫామ్ ఇతర నూనె గింజల సాగుకు ప్రోత్సాహం కల్పించామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం అడ్డాకుల మండలం పాత జంగమయ్యపల్లికి చెందిన రైతు లక్ష్మీకాంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటను సందర్శించి ఒక మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో 40 నుంచి 50 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు ఉండేదని గత ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి ఆయన మార్గదర్శకంలో రెండు లక్షల పైబలుకు ఆయిల్ ఫామ్ విస్తీర్ణానికి కృషి చేశామని చెప్పారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రైతులు సులభ పద్ధతిలో వ్యవసాయంపై అధిక లాభాలు పొందేందుకు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణంపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే వనపర్తి జిల్లాలో సాగునీటి వనరులను పెంచి 15 నుంచి 16 వేల ఎకరాల్లో రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ ఫామ్ సాగు చేయించామన్నారు. తాను చేసిన సూచన మేరకు లక్ష్మీకాంత్ రెడ్డి తన పొలంలో గతంలో మోసంబి తోట పెట్టగా నీటి లభ్యత తక్కువగా ఉండడంతో దానికి బదులు 24 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేశాడని తెలిపారు. లక్ష్మీకాంతరెడ్డి గత డిసెంబర్ లో సాగు విస్తీర్ణం చేసే సమయంలో ఒక మొక్క నాటి వెళ్లాలని తనను కోరగా ఎన్నికల బిజీలో రాలేకపోయానని నాకోసం ఒక మొక్క అలాగే ఉంచడంతో రైతు కోరిక మేరకు బుధవారం తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి మొక్కను నాటడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం లక్ష్మీకాంత రెడ్డికి సరళ సాగర్ ప్రాజెక్టు దగ్గరలో ఉండడం వల్ల నీటి సమస్య లేకపోవడంతో పాటు భూమి కూడా సానుకూలంగా ఉందన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు భవిష్యత్తు ఉందని ఒక ఎకరా వరి స్థానంలో నాలుగు ఎకరాల ఆయిల్ ఫామ్ పెట్టుకుంటే తక్కువ పెట్టుబడి చీడపీడల బెడద కూడా తక్కువగా ఉంటుందన్నారు. ఈ సాగు వల్ల రైతుకు 30 నుంచి 35 ఏళ్ల వరకు అదే సాకుతుందని తెలిపారు. పంట చేతికి వచ్చిన తర్వాత ఎక్కడో విక్రయించాల్సిన అవసరం లేకుండా అని సంకిరెడ్డిపల్లి దగ్గర ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశామని చిన్నచిన్న అనుమతుల కోసం కంపెనీ వారు వేచి చూస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఏది ఏమైనా ఒక ఏడాదిలోపు కంపెనీ పూర్తి కావచ్చు అన్న నమ్మకం ఉందని అది పూర్తయితే ఇక్కడి నిరుద్యోగ యువతకు 400 నుంచి 500 మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. కార్యక్రమంలో పెద్దమందడి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బలేదుపల్లి వేణు యాదవ్, రైతు లక్ష్మీ కాంతారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, సంబు యాదయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆలయాల సందర్శన





**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ఎమ్మెల్యే మెగా రెడ్డి బుధవారం పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆరవ వార్డులోని పీర్లగుట్ట తిరుమల కాలనీలో గల శివ రామాంజనేయ స్వామి దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పురాతన ఆలయానికి కనీస సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి రమేష్ సిద్ధాంతి ఆయనకు శాలువా కప్పి వేద ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో లక్కాకుల సతీష్ కుమార్ నందిమల్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకం : డిపిఆర్ఓ పి. సీతారాం






**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో మీడియా పాత్ర చాలా కీలకమైందని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాల్లో జర్నలిస్టులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల్లో మీడియా పాత్ర గురించి వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఆర్వో సీతారాం మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించడంలో మీడియా పాత్ర చాలా కీలకమైందని, జర్నలిస్టులందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎవరైనా నియమావళి ఉల్లంఘిస్తే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన కీలక బాధ్యత మీడియాపై ఉంది అన్నారు. ఎన్నికల్లో మీడియా ప్రతినిధులు ఎలాంటి వార్తలు రాయాలనే దానిపై కీలక సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు దృష్టికి వస్తే సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఎఫ్ఎస్టీ, ఎస్ ఎస్ టీ సహా ఇతర టీంల విధి విధానాల గురించి కూడా జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం కోసం పత్రికల్లో ఇచ్చే ప్రకటనలపై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నిఘా పెడుతోందని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషియల్ మీడియాల్లో వెలువరించే ప్రతి పెయిడ్ న్యూస్‌ను కమిటీ పరిశీలిస్తుంది అని తెలిపారు. అంతే కాక ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలకు సర్టిఫికేషన్ (ధ్రువీకరణ) జారీ చేసే ప్రక్రియనూ ఈ కమిటీ నిర్వర్తిస్తుందని, దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోపు ఆయా ప్రకటనలకు సర్టిఫికేషన్ ఇస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులకు సంబంధించి వెలువరించే కథనాల్లో పెయిడ్ న్యూస్‌ను కమిటీ సభ్యులు గుర్తించడం జరుగుతుందని తెలిపారు.

# గులాబీశ్రేణులంతా నివేదిత వెంటే

**నివేదితను కలిసిన బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు**

**నివేదితకు కుల సంఘాల సంపూర్ణ మద్దతు**



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** దివంగత ఎమ్మెల్యే సాయన్న కుటుంబానికి బీఆర్ఎస్ శ్రేణులంతా సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని, కంటోన్మెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు వార్డులకు చెందిన గులాబీ ముఖ్యనేతలు, కార్యకర్తలు నివేదితను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నివేదిత వెన్నంటి ఉంటామని ప్రతినబూనారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎగిరేది గులాబీజెండానేనని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రవి కుమార్, దీనానాథ్ యాదవ్, రఘురామన్, జిలానీ, మురళి యాదవ్, ఆనంద్, బిఆర్ఎస్వి రాకేష్, శేఖర్, రాజు యాదవ్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో అన్నదానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఏప్రిల్ 10:** ఆర్కే ఫౌండేషన్ నిత్యాన్నదాత మనసున్న మంచి మనిషి శ్రీ దోసపాటి విజయ్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలోని వృద్ధులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమం పునాది నుంచి వెన్నుదన్నుగా ఉంటూ ఎన్నో సహాయ కార్యక్రమాల్లో తోడుగా ఉంటున్న.. శ్రీ దోసపాటి విజయ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.



నేటి ఫోకస్ న్యూస్



# రంజాన్ ప్రశాంతంగా జరుపుకోవాలి

**రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్**

**బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం**



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం లోని మస్జిద్ లకు ఇమామ్ మరియు మోజన్ లకు రంజాన్ సందర్భంగా సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా నూతన దుస్తులు అందచేయడం జరిగింది స్పీకర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఎంతో నిష్ఠగా, కఠోర ఉపవాసాలు ఉండి పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ఇమామ్ మరియు మోజన్ లకు సాంప్రదాయ నూతన దుస్తులు అందజేస్తున్న బి ల్ ఆర్ ట్రస్ట్ వారికి అభినందనలు తెలియచేసారు అలాగే రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దుస్తులు పంపిణీ చేస్తామని లాస్ట్ ఇయర్ మినిస్టర్ క్వార్టర్స్ లో మాజీ హెూం శాఖ మంత్రి మహమ్మద్ అలీ చేతుల మీదుగా ఇచ్చామని ఈసారి స్పీకర్ చేతుల మీదుగా ఇచ్చామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ బద్రుద్దీన్, నాయకులు ఎస్ ఏ రహీం, మహేమోద్, నయీమ్, సలీం, కరీం పాల్గొన్నారు

# నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే!

**జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్**

**డబ్బుకి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా.. శవంతో సమానం పోస్టర్ల ఆవిష్కరణ**





**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 10:** ఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం తొర్రూరు కేంద్రంలోనీ పూలే చౌక్ లో ఓటు అమ్ముకోవద్దు... డబ్బుకి, మద్యానికి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా.. శవంతో సమానం పోస్టర్లను జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా – పోటీచేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని వివేచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. ఎన్నికల్లో రాజకీయ నాయకుల ధన ప్రలోభాన్ని, ఓట్ల కొనుగోలును ఎండగడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల ఓటర్ల బాధ్యతను చాటి చెపుతూ జైభారత్ ఉద్యమం ఆధ్వర్యంలో జైభారత్ 'జస్ట్ ఓట్ క్యాంపెయిన్'ను తెలంగాణ వ్యాప్తంగా ఉధృతంగా చేపడుతున్నామని జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల తెలిపారు. జైభారత్ ఏస్టి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఖదిజ్ఞాసి శ్రీను నాయక్ మాట్లాడుతూ ధన ప్రవాహం వెల్లువలా ప్రవహిస్తున్న ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ ద్వారా నిరుపేద వర్గాలు చట్టసభల్లోకి అడుగుపెట్టగలమని కనీసం కలలోనైనా ఊహించే పరిస్థితి లేదని అన్నారు. జైభారత్ ఎస్సి పోరాట వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖదిజ్ఞాసి మధు మాదిగ మాట్లాడుతూ నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లరదొంగల కంటే హీనమైపోతామని, అప్పుడు మన ఓట్లతో గెలిచే నాయకులు గజదొంగలై దేశాన్ని కళ్లముందే దోచుకుపోతారని అన్నారు. నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడుతున్నామంటే– భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ యాకన్న, వెల్తురి పూర్ణ చందర్, సిద్దు, రాజేందర్, కనుకుట్ల కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా కంటోన్మెంట్ వైస్ ప్రెసిడెంట్‌కు కాంగ్రెస్‌లో ఆస్థానం దక్కేనా ?





**రేవంత్ రెడ్డి సమక్షంలో సొంత గూటికి చేరిన జంపన్న**

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత కొద్ది రోజులుగా జంపన ప్రతాప్ తో కాంగ్రెస్ పెద్దలు మంతనాలు జరిపారు. మంగళవారం సాయంత్రం మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంత్ రావు సైతం జంపన నివాసానికి వచ్చి ప్రతాప్ తో మంతనాలు జరిపారు. బుధవారం మైనంపల్లి హన్మంత రావు, అమరేందర్ రెడ్డి, కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ ,కంటెస్టెడ్ ఎమ్మెల్యే గద్దర్ వెన్నెల, కూన శ్రీశైలం గౌడ్ లతో కలిసి ముఖ్యమంత్రి నివాసానికి బయలుదేరి వెళ్లారు. అనంతరం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జంపన ప్రతాప్ ను కాంగ్రెస్ కండువాను కప్పి ముఖ్యమంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు చింతపండు మల్లేష్, రాజేష్ యాదవ్, మాల్యాద్రి , మహమ్మద్ సిరజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలుపు గెలిపించుకొని ముఖ్యమంత్రి సూచనలు చేశారని జంపన్న ప్రతాప్ తెలిపారు.

# నాచారం మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమ్మేళనం





**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య**

**గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి**

**మున్నూరు సంఘం నాయకులు అన్ని రంగాలలో ముందు ఉండాలి**

**నాచారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తిప్పరి రాజబాబు**

**మున్నూరు కాపు సంఘం నాయకులు ఐక్యతతో కలిసి పని చేయాలి**

**నేటి ఫోకస్ న్యూస్, మల్లాపూర్:** నాచారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తిప్పరి రాజబాబు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి అందరూ తోడ్పాడాలని మున్నూరు కాపు సంఘం నుండి చట్టసభలలో లోక్ సభలలో కూడా మన సత్తా చాటాలని పార్టీల అతీతంగా పనిచేయాలని మున్నూరు కాపు సంఘం నాయకులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటుందని మీకు ఏ ఆపద వచ్చినా అందుబాటులో మన రాష్ట్ర నాయకత్వం ఉంటుందని కొండ దేవయ్య మాట్లాడారు అనంతరం గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ నేను మున్నూరు కాపు కుటుంబంలో పుట్టడం అదృష్టంగా భావిస్తున్నానని మీకు ఏ సమస్యలు ఉన్న నేరుగా తనను కలవచ్చని మున్నూరు కాపు సంఘం కు ఎల్లవేళలా నా అండదండలు ఉంటాయని మీ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు అనంతరం నాచారం డివిజన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు తిప్పరి రాజబాబు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్క మున్నూరు కాపు సంఘం నాయకుడు కృషి చేయాలని కోరారు అదేవిధంగా మున్నూరు కాపు సంఘం భవనం నిర్మించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మరియు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు దీనికి వారు సానుకూలంగా స్పందించినట్లు రాజాబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు, మరియు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర మరియు జిల్లా మరియు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజేష్ యాదవ్





**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 10:** యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణవాసి బసన బోయిన రాజేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. రాజేష్ యాదవ్ గత కొంతకాలంగా కాంగ్రెస్ యువజన విభాగం మండల నాయకునిగా పార్టీ పటిష్టతకు కృషి చేశారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కి మద్దతుగా యువతను కూడగట్టడంలో రాజేష్ పాత్ర కీలకమైంది. యూత్ ను కాంగ్రెస్ వైపు ఆకర్షించడంలో సఫలీకృతుడయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ యాదవ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా నియమించడం తన బాధ్యతను పెంచిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని, యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం లో యువజన కాంగ్రెస్ బలోపేతానికి పాటు పడతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి, కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి,మాజీ టీపీసీసీ సభ్యుడు కె.నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.